


# వాన

భమిడిపాటి వెంకటరమణ

సాయంకాలం చీకట్లతోపాటు కారు మేఘాలు కూడ కమ్ముకొచ్చాయి. ఆకాశం ఆకలిగొన్న రాక్షసిలా నోరు తెరుచుకున్నది. భీకరంగా— లోకాన్నంతటినీ ఒక్కముద్దగా మింగేయాలన్నట్టు. ఉరుములు, మెరుపులు, పిచ్చిగాలి, పెనుతుఫాను వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. మూర్తిగారింట్లో 'ట్యూషను' ముగించుకొని ఇంటిముఖం పట్టాడు, రామం. మూర్తి తల్లి సూరమ్మగారు ఇచ్చిన శ్రావణ మంగళవారం శనగలుసంచీ చేత పట్టుకొని. పైన ఆకాశం చాలా సందడి చేస్తున్నది. కటిక చీకటి అలుముకున్నది. ఎదుట ఏమున్నదీ కనిపించడంలేదు. క్షణమాత్రం మెరిసే మెరుపుల్లో దారి వెదుక్కుంటూ దడదడ లాడే గుండెలతో తడబడుతూన్న అడుగులతో వడివడిగా పోతున్నాడు రామం. కిరాణా కొట్టు [illegible] కేకవేశాడు : "ఏమి మాస్టారూ, ఇయ్యాళ మా లెక్క చెప్తున్నారే" అని. "పెద్దవాన వస్తూంది. ఇంటికి పోవాలి తొందరగా. ఇవాళ వ్యవధి లేదు. రేపు లెక్కచూపి చెల్లిస్తాలెండి" అంటూ సాగిపోయాడు రామం. రామం వుంటున్నది ఒక మారుమూల. సదర్‌రోడ్డును దాటి, పక్కరోడ్డున పోయి, అలోపల సందు మలుపు తిరిగి, యింకా లోపల చీకట్లో చెట్ల గుబురుల మధ్య ఇల్లు. సందుకి రెండు ప్రక్కలా కాలువలు, మురికి గుంటలు. సందు మలుపున పెద్ద గండి. ఒకప్పుడు చెరువుల్ని ఈ ప్రదేశాలు. ఇప్పుడిక్కడ ఇళ్లు లేచాయి. పట్నంలో ఇల్లు దొరకడం మహాకష్టం. అందులో తనవంటి పేద కుటుంబీకుడికి. పట్టణంలో ప్రజలు తెలివయినవాళ్లు. ఇళ్లకి రద్దీగావుంది గనుక పెరటి గోడల ఆనించి ఒక పంచ వేయించి, గడ్డిదయినా, పెంకులదయినా సరే, రెండు గోడలు మట్టివయినా ఇటుకలదయినా పెట్టించి రెండు తలుపులు తగిలించి అద్దె ఇళ్లు సృష్టిస్తారు. ఏ రక్షణాలేని యిలాంటి ఇళ్లలో తలదాచుకోవాలి రామంలాంటివాళ్లు. ఇంటిగల ముసలిది తననింకా కరుణించానంటుంది. లేకుంటే ఐదుగురు పిల్లలతో ఈ వంద రూపాయల ఉద్యోగికి ఇల్లు ఇచ్చేదెవరు? ఆమె హృదయం కనికరంతో నిండివుంది. ఆ కనికరంతోనే ఆమె కుటుంబానికొక గది చొప్పున [illegible]కిచ్చింది ఆ యింటిలో. కొడుకు కోడ[illegible] కూడ ఒక గది నిచ్చి వారి దగ్గరా అద్దె వసూలు చేస్తూంది ఆమె. ఎప్పుడూ పిల్లలకి ఏదో ఒక రుగ్మత వెంటాడుతూనే వుంటుంది. ఆ చెమ్మనేలలు, ఆ మురికి గుంటలు. దోమలమధ్య పిల్లలేకాదు పెద్దలూ తప్పించుకోలేరు రోగాల బారినుండి.

వాన వెంట తరుముకొని వస్తున్నది. పరుగు పరుగున ఇంటికి చేరాడు రామం. అడుగులు చప్పుడు కాగానే తలుపు తీసింది శాంత. పిల్లలంతా నిద్రపోతున్నారు.

"అమ్మయ్య వచ్చేశారూ, ఇంత ఆలశ్యమయితే ఈ రాత్రి మీ రెక్కడ చిక్కుపడ్డారో అని భయపడుతున్నాం. ఎంత భయంకరంగావుందో బయట" చేతిలోని శనగల సంచీ అందుకొన్నది శాంత.

"నిన్ననే బాబుగాడికి జ్వరం తగ్గిందనుకుంటే ఇవాళ ఈ చంటిదానికి జ్వరం తగిలింది" అన్నది శాంత. మంచంమీద నిద్రపోతున్న పాప ఒంటిమీద చెయ్యివేసిచూసాడు రామం. ఒళ్లు కాలిపోతున్నది. నూటరెండు డిగ్రీలు వుండవచ్చు జ్వరం అనుకున్నాడు.

"ఈ రాత్రి, ఈవాన ఎక్కడికి వెళ్ళగలం. అదృష్టం బాగుంటే రేప్పొద్దున ఆసుపత్రికి తీసుకొని వెళదాం" అన్నాడు రామం. రెండు మెతుకులు తిని నిద్రపోదామనుకుంటే పడుకునేందికే చోటులేదు తనకు. ముందు గది అంతా కారుతున్నది. మధ్యగది ఒక్కటే వెచ్చగానున్నది. పైన రేకుమీద రాళ్ళవాన కురుస్తున్నది. శాంత, చంటిపిల్లా ఒక మంచంమీద, మిగతా పిల్లలందరూ ఇంకొక మంచంమీద పడుకున్నారు. తను ఆ వీధి అరుగుమీద గదిలోనే కాస్త చోటు చూసుకొని నిద్రపోయాడు రామం. రాత్రంతా మహా సముద్రపు ఘోషలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఎవరో అరుస్తున్నారు. ఏదో అలజడి పిల్లల ఏడ్పులు, కేకలు. పిల్ల జ్వరం మూల్గులూ కలతగా గడిచింది. తెల్లవారు

తూంది. కాలికి చల్లగా పాములా ఏదో తగిలితే లేచికూచున్నాడు రామం. వీధి అరుగుమీది బొండీలోంచి నీరు గది లోపలికి తల దూరుస్తున్నది పాములాగ. అప్పుడే గోడకి రెండు వైపులా ఒక పాయ ప్రాకిపోయింది. కిటికీ తలుపులు తెరచి బయటకి చూసాడు. నీరు ప్రవాహం. నీరంతా ఇటువైపుకే ప్రవహిస్తున్నది. రాత్రి ఎంత వాన కురిసిందో మరి? రోడ్డు మునిగిపోయింది. అరుగు మునిగిపోయింది. ఇంటిలోవున్నవారందరూ లేచి వున్నారు. పిడికిట ప్రాణాలు పెట్టుకొని ఎప్పుడు తెల్లవారుతుందా అని చూస్తున్నారు. ఇంటిగల ముసలిది తానున్నగదికి నాలుగువైపులా ఇసుక గోడలు వేయిస్తున్నది పనివాడిచేత. ఎదుటి అరుగుమీద గదిలోని గోపాలం తలక్రింద పెట్టుకొన్న ముప్పై రూపాయలు కాగితాలు తడిసి ముద్దయి పోయాయి అని గోల పెడుతున్నాడు. ప్రక్కగదిలోని చుట్టాలవాళ్లు—రాత్రి పాతిక రూపాయల పొగాకు కొని తెచ్చారు. అదెక్కడ నీట్లో మునిగిపోతుందోనని పెట్టెలో పెట్టి, తలపై పెట్టుకొని తిరుగుతున్నారట. దానిమీద ఆధారపడివుంది వారి భుక్తి. రెండోవైపు గదిలోని పోస్టు జవానూ, పెళ్లాం సామానంతటినీ బల్లమీదకు చేర్పించి అరుగుమీద నిలబడి వున్నారు. ఆవిడకు ఆయాసము ఎక్కువవుతూంది. ఎంతవేగం తెల్లవారుతుందా ప్రాణాలతోనయినా బయపడదామని చూస్తున్నారు.

శాంతతోపాటు పిల్లలు ఒక్కరు ఒక్కరే లేచారు. చంటిది మాత్రం కన్ను తెరవలేదు. ఇంటిలో ప్రవేశించిన శత్రువుని బయటకు వెళ్లగొట్టాలి అని గిన్నెలతో, చెంబులతో నీరు చేది బయట పోస్తున్నారు. ఏమి ప్రయోజనం? అది వాళ్లకొక ఆట అయింది. వాన కురుస్తూనేవుంది. గదిలోకి నీరు రాకుండా చేయడం అసాధ్యమయింది. మధ్యగదిలోకి కూడ నీరు రాకుండానే వంట చేసుకొని పిల్లలకు అన్నాలు పెట్టేస్తే మంచిది. ఏసమయానికి ఎలాగుంటుందో అని వెంట వెంటనే వంట చేసి పిల్లలకు అన్నాలు పెట్టి రామం శాంతకూడ భోజనాలకని కూర్చున్నారు. పెరట్లో ప్రవేశించిన నీరు అంతకంతకు అధికమయి, అడ్డు వేసిన ఇసుక గోడల్ని కూల్చివేసి అకస్మాత్తుగా ఇంట్లో ప్రవేశించింది. ఒక్క దూకున. చూస్తూవుండగా మధ్యగదిలో నీరు నిండిపోయింది. మోకాలు లోతున గిన్నెలు, చెంబులు, కంచాలు నీటిమీద నాట్యాలు చేస్తున్నాయి.

ఒకరు ఒకరుగా దారి తీస్తున్నారు బయటికి ఇంటిలోనివాళ్లు. ఇంటికి ఎదురుగా ఉన్న ఎత్తైన మేడ ఇల్లు బెంగాలీలది. అన్నదమ్ములు నలుగురూ కలసి వుంటున్నారు భార్యాపిల్లలతో. పల్లపు జాగాలో ఇల్లు అయినా తెలివిగా కట్టారు. ఎత్తైన పునాదులు. ఎత్తైన అరుగులు, డాబా మీద కూడ గదులు కట్టారు. పెద్దాయన కేకవేసి పిలిచాడు రామాన్ని, "మాష్టారూ, మీరు పిల్లలూ ఇక్కడకి వచ్చేయండి. సామగ్రి మాట తరువాత చూచుకోవచ్చు. తలుపులకి తాళాలు వేసుకొని వచ్చేయండి." అంటున్నాడు ఆయన. ఈ యింటి గుమ్మానికి ఎదురుగానే వారి పెరటి గుమ్మం. తలుపు తెరిపించారు. శాంతను పిల్లల్ని అక్కడ చేరవేసాడు రామం. పిల్ల పరిస్థితి చూసి గుండె బాదుకొన్నాడు బెంగాలీ ఆయన. "జ్వరం చాలా తీవ్రంగా వుంది. చల్లగాలి తగలనివ్వకండి. ముందు గదిలో సోఫాలో పిల్లను పరుండబెట్టండి" అని చెప్పి. ఏవో మందులు కూడ తెచ్చి యిచ్చాడాయన. పెట్టె, బేడా, బట్టలు, బియ్యం, పిల్ల పాలడబ్బా, కాఫీపొడరు, మిల్కుపొడరు, కుంపటి, శనగలూ ఒకటి ఒకటిగా చేరవేసాడు రామం ఇవతలకు ఆ జల మగ్న గృహంలోంచి.

ముందురోజు మురికి కాలువ ఈనాడు మహా సముద్రమయి తనకు అడ్డు తగులుతూంది. దీనిని దాటడానికి శక్తి చాలకుండా వుంది. ఇంటిగల ముసలిది అరుస్తున్నది.

"ఎవరు మట్టుకు వారు జారిపోతున్నారు. ఇలాటి పరిస్థితిలో ఏమీ అడ్డు చెప్పలేను కాని ఎవరయినా ఇదే సందు అని నా అద్దె బకాయి ఎగరవేద్దామనుకుంటే వదిలేదు లేదు. ఎక్కడున్నానరే వెళ్లి వసూలు చేస్తాను. మర్యాదగావచ్చి ఇచ్చి వెళ్లవలసినదే. ఈ నాలుగైదురోజులు ఇల్లు వదలిపెట్టామని ఇంటి అద్దె తగ్గించమంటేమాత్రం వినేదిలేదు. పూర్తి అద్దె ఇచ్చుకోవలసిందే!" అందరికీ వినబడేలాగ ఆజ్ఞలు జారీ చేస్తున్నది. కొడుకూ కోడలూ కూడ బయటికి వచ్చేసారు. ముసలిది మాత్రం రానంటుంది ఇల్లు కదలి. అప్పటికప్పుడే ఇంట్లో నాలుగు అడుగులు నీరు నిలిచింది. మంచంమీద కుర్చీ వేసుకొని కూర్చున్నది టీవిగా. ఆ జల సామ్రాజ్యానికి రాజ్ఞిలాగ. గదినిండా నీరు. అందులో ఎక్కడో ఆ ముసలిది డబ్బు దాచిందంటారు. కుండలో బంగారం, రూపాయలు వున్నాయంటారు. ఇప్పుడు దాని పాపం పండిది. కాదు బ్రహ్మాండం బ్రద్దలయింది. అందరికీ బాధ కల్గుతూంది. రోజంతా వాన కురుస్తూంది. రాత్రి వానకే వూళ్లో చాలా చోట్ల నీటిలో మునిగిపోయాయి. పూరి గుడిశలు కొట్టుకొనిపోయాయి. రోడ్లమీద గండ్లుపడి నీరు నిలిచిపోయింది. వేలాది ప్రజలు ఇళ్లూవాకిళ్లూ వదలిపెట్టిపోయారు. బీదా బిక్కీ ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని పరుగెత్తుతున్నారు. సురక్షిత స్థలాలకిపోయి తలదాచుకుంటున్నారు. సర్కారువారు అటువంటి స్థలాలు తెలియచేస్తున్నారు రేడియోలో. బెంగాలీవాళ్ల ఇంటి అరుగుల మీద వరండాలమీద చుట్టుపక్కల ఇళ్ళ వాళ్లందరూ వచ్చిచేరారు. కొద్దో గొప్పో తమ సామగ్రిని కూడా తీసుకొని.

పొరుగింటి మూగపిల్ల ఒకటేగోల పెడుతున్నది. వాళ్ళ ఆవులు దూడలు నీటిలోనే వుండిపోయినయి. దాని గోల వినేదెవరు? మనుష్యులకే తలదాచుకునే చోటులేదు. ఈ పశువుల్ని ఎక్కడ వుంచుతారు. పాపం నోరులేని జంతువులు గునిస్తున్నాయి నిశ్శబ్దంగా ఈ మనుష్యుల సంరంభం. పిల్లలు ఇదంతా వేడుకగా చూస్తున్నారు.

సాయంత్రం మళ్లీ శాంతా పిల్లలూ ఇంత అన్నం శనగలు తిన్నారు. పిల్లల్ని పరుండ బెట్టారు. చంటివానికి జ్వరం తగ్గలేదు. "ఈ గండం గడిచి బయటపడేవరకు ఈ పిల్లకి ఏ ఆపద రాకుండా కాపాడు భగవంతుడా" అని రాత్రల్లా ప్రార్థిస్తున్నాడు రామం. రాత్రల్లా వాన కురుస్తూంది. ప్రకృతికి ఎందుకంత కసి ఈ నిస్సహాయ ప్రజలపైన? ఒకర్రాత్రప్పుడు ముసలిదికూడా వచ్చిచేరింది. దాని బంగారం కుండ ఏమయిందో—ఎవరికీ తెలీదు.

ఉదయం ఎనిమిది గంటలయింది. వాన వెలిసినట్టుంది. బయటకు పోయి చూస్తే అంతా ఒకే ఒక జలమయం. కనుచూపు మేర అంతా నీరే. గంభీరమైన, శీతలమైన, అనివార్యమైన జలసాగరం. బెంగాలీవాళ్ళ ఇంటి అరుగుల్ని కూడ అతిక్రమించి లోపలికి ప్రవేశించింది నీరు. పెద్దాయన రామాన్ని పిలిచి చెప్పాడు :

"ఈ రోజల్లా కూడ వానకురిస్తే ప్రమాదమే. ఇప్పటికే ఇంట్లోకి నీరు వచ్చేసింది. ఇక ఇక్కడకూడ నిలబడేందుకు తావుండదు. మేమయితే మేడమీద గదుల్లోకిపోతాం. మీరంతా ఏదోవిధంగా బాధపడతారు. మీరు




ఒత్తైన కేశాల సౌందర్యంయొక్క
మరొకరు ఇక ఎంతమాత్రం
ఆశ్చర్యపడవలసిన అవసరం
లేదు. రీటా వాడి మీ కురుల
సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.



సీలో కంపెని. మద్రాసు.

ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్ మెకానిజం, ఆర్మేచర్ వైండింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరు, వైరింగ్ మొ॥ కోర్సులు నేర్చుకొనండి. రు 50కి ట్రాన్సిస్టర్ తయారుచేయ నేర్చుకొని ఎలెక్ట్రికల్ వర్క్‌షాపు ప్రారంభించండి. (300 పేజీలు) రు 12-50. వి. పి. పోస్టేజి రు 2/.
350 చిన్న పరిశ్రమల గైడ్
పెన్సిలు, ప్లాస్టిక్‌సామగ్రి, సబ్బులు, ఫౌంటెన్‌పెన్, పౌడర్ వగైరా తయారుచేయు 350 చిన్న పరిశ్రమలు ప్రారంభించండి. లైసెన్సు, మొన్నవివరాలు, ప్రభుత్వసహాయం, ముడి సరుకు మార్గములు యిందు గలవు. రు. 12-50 వి. పి. పోస్టేజి రు. 2-25.
Sulekha Book Depot (S), Aligarh.

రాత్రులందు చదవండి
2 పుస్తకముల సెట్టు రు. 2-50
కొక్కోకశాస్త్రము 84 ఆసనములు
(చిత్ర పటములతో) సుహాగ్ రాత్
ఒక్కొక్క పుస్తకం రు. 1-50
పోస్టేజి ప్యాకింగు అదనం.
ARAHANT BOOK DEPOT.,
ALIGARH (U.P.)

## వాన

పిల్లలు రిక్షాలో పడిపోతారు. ఇంకా నీరు హెచ్చుకముందే మీరిక్కడినుంచి దాటి వేయటం మంచిది. ఏదేవా ఎత్తైన స్థలానికి వెళ్ళిపోండి. ముందెప్పుడూ కీడునే తలచుకోవాలి. మీ సామానులకి ఏమీ భయంలేదు. మీ వాళ్ళని వచ్చి తీసుకొనేవరకు ఇక్కడే వుంటాయి. ఎవ్వరూ ముట్టుకోరు" అని హామీ యిస్తున్నాడు ఆయన.

రోడ్డు చేరడానికి రెండుఫర్లాంగుల దూరం మొలబంటి నీటిలోంచి నడుచుకొని వెళ్ళాలి. వాన కొద్దిగా విశ్రాంతి ఇచ్చినట్టుంది. ఇప్పుడే బయలుదేరడం మంచిది. రాంబాబు నంటి పిల్లను మొదట రేవువేసి గనుబాతి ఇద్దరు భద్రంగా పిల్లల్ని భుజాన్ని వేసుకొని ఈ జల గుండంలోంచి బయటపడ్డారు, రామం, భార్యా పిల్లలూను కట్టుబట్టలతో.

రోడ్డుమీద మొదటి ఇల్లే అడ్వొకేటు రావుగారిది. రావు చిన్నప్పుడు రామం దగ్గర చదువుకున్నవాడే. గేటుదగ్గర రామాన్ని మర్యాదగానే పలకరించాడు రావు:

"మావంగలే ఖాళీలో లేదనుకున్నాము. మాష్టర్గారూ, పిల్లలు మీరు కులాసాగా వున్నారు కదా? లోపలికి రండి. నీరు తగ్గేవరకు ఇక్కడే వుండురుగాని" అన్నాడు.

ఇంటికి వస్తూనే "రాజ్యం, మాష్టరు గారికీ, పిల్లలకి కాఫీలివ్వు. భోజనాలు కూడ ఇక్కడే." అని కేక వేశాడు. స్నానపానాదులు ముగించుకొన్నారు. భోజనాలకి సిద్ధమయ్యారు. అక్కడికి అనాహూతంగా వచ్చినది తాము ఒక్కరే కాదని తెలుసుకున్నాడు రామం.

రాజ్యం అక్క, భర్త, పిల్లలు కూడా వచ్చి దిగారు. వాళ్ళుకూడా వానవల్ల బాధితులే. వాళ్ళుండే ప్రాంతం అంతా నీటిమయం కావడం ఇంటిలోకి నీరు ప్రవేశించడం వీరిని ఇక్కడకి పంపించింది. భోజనాల దగ్గర రాజ్యం అక్కగారు "అయ్యో, పాపిష్టిదానిని, నీకు మేనుపెట్టడం పోయి, నీచేత చేయించుకోవలసి వచ్చింది." అంటూ శోకం ఒలకబోస్తోంది. ఆ మాటలు విన్న కాంత రామాన్ని ప్రశ్నించింది. "మనం ఇంకెక్కడికయినా పోకూడదా?" అంది.

"మూర్తి ఇంటికి పోదాం. ఇక్కడికి మరో అరమైలు" అన్నాడు రామం.

వలంటీర్లు వరద బాధితుల్ని రక్షిస్తున్నారు. కొందరు రిక్షావాళ్ళని కొన్ని కార్లని ఆపి బలవంతంగా వాటిల్లో స్త్రీలను పిల్లలను ముసలివాళ్ళని ఎక్కించి సురక్షిత స్థలాలకి పంపిస్తున్నారు. వాళ్ళకి ఆహారం వసతులు కల్పిస్తామని ఆశపెడుతున్నారు. లేదంటే తంతామని భయపెడుతున్నారు. సంచీలాన్ని భుజాన్ని వేసుకొని పిల్లలకేసి చూస్తూ రామం. "పదండి మాష్టారూ, మాకేమి భయంలేదు" అన్నారు వాళ్ళు. రోడ్డుమీద వెళ్ళవు స్థలాల్లో రెండు నాలుగు అడుగుల వరకు నీరు పరుచుకుంది. పిల్లకాయలు కొందరు నీటిలో ఈత కొడుతున్నారు. మరి కొందరు కడవలుకట్టి విహారం చేస్తున్నారు. కొందరు వివేకవంతులు వలలువేసి చేపలు పడుతున్నారు. సినిమాహాలుకి పక్కనుండేలో కాలువ పొంగి రోడ్డునంతటిని ముంచేసింది. కాలువకి అవతల పక్కన పూరి గుడిసెలలో కొందరు కాపురాలు చేస్తుండేవారు. ఇప్పుడు అక్కడ ఒక ఇల్లు కూడా కనిపించదు. అందరూ తలోదారిన చేతికందిన పెట్టే బేడా పట్టుకొని ప్రాణ సంరక్షణార్థం సిద్ధమయ్యారు. ఆ ఇళ్లలో ఇద్దరు ముగ్గురు పిల్లలు ఒక ముసలావిడ మునిగిపోయారట. వారి ఆచూకీ తెలియలేదని అంటున్నారు. నీటిమీద వాళ్ళ కుండలు, తప్పేలాలు గోనె గుడ్డలు, చింకిచాపలు కొట్టుకొని పోతున్నాయి. విరిగిపోయిన చెట్లు, పడిపోయిన ఎలక్ట్రిక్ స్తంభాలు తీగలు కాళ్ళకు అడ్డు తగులుతున్నాయి. వరద భీభత్సాన్ని చూడడానికి వస్తున్నారు జట్లు జట్లుగా యువకులు కెమేరాలు చేత పట్టుకొని. వాళ్ళతో కనుపించాడు రాముడు, రామం పెద్ద కొడుకు.

"ఏమిటి బాబాయి, ఇలా బయలుదేరి పోయారు."

"నిమ్ముప్పరిగా ఇంటిలోకి నీరు వచ్చేసింది, మేము బయటికి వచ్చేశాం."

"ఎక్కడికి వెళుతున్నారు?"

"ఎక్కడో ఒకచోట నాలుగు రోజులు తలదాచుకుందుకి."

"అయితే మా యింటికే రాకూడదా బాబాయ్?"

"అలా నువ్వు అన్నందుకే చాలా సంతోషం కాని మీ అమ్మ నాన్న అనుమతి లేనిదే నువ్వు మమ్మల్ని మీ యింటికి తీసుకెళ్ళగలవా?"

"అట్లయితే బాబును నాతో పంపండి. బాబాయ్. అమ్మా నాన్నా అనుమతి తీసుకొని వెంటనే మీకు కబురు చేస్తాను" అన్నాడు.

రాముడువెంట బాబు కూడ వెళ్ళాడు.

సమయానికి మూర్తి ఇంటి దగ్గర లేడు.

లాయమ్మగారి వంటవండారు. వారిది బాధితులకి రక్షణ ఏర్పాట్లు చూడడానికి వెళ్ళాడుట మూర్తి. వాళ్ళ ఇంటిలో చాలా పిల్లలు నాలుగు రోజులు ఉండడానికి చోటు వుంటుందేమోనని వచ్చాను అన్నాడు రామం. "మావాడు ఎక్కడయినా కాదంటాడా? అడ్డుకుండా వుండవచ్చు." అన్నది సారమ్మగారు. ఆమె ప్రక్కనే నిలుచున్నది సుబ్బమ్మగారు, సారమ్మగారి చెల్లెలు. చిన్నప్పుడే విధవయి అక్కగార్ని అంటిపెట్టుకొని ఉన్నది. అక్కగారి వితరణ గుణం ఆవిడకి తెలుసు. అదెప్పుడయినా అధికమయి పోకుండా వుండాలని ఆవిడ అప్పుడు చూస్తూ వుంటుంది.

"ఎందుకయినా మంచిది మావాడువచ్చాక వాణ్ణి అడిగి మరీ వుండొచ్చు. ఆయాళ్ళం వ్యతిరేకించి ఏ పనిచేసినా వాడు నన్ను తిట్టి తిడ్తాడు" అని ఒక అడ్డు వేసింది ఆవిడ. మూర్తి ఎప్పుడు వస్తాడో? అంతవరకు ఈ వంటిదాన్నయినా ఎక్కడ వరుండబెట్టడం?

బాబు తిరిగొచ్చాడు.

"ఏమయిందిరా? పెదనాన్నగారు ఏమన్నారు?" అని అడిగాడు రామం.

"పెదనాన్నగారు అనేదేమీ లేదు నాన్నా, దొడ్డమ్మగారే అంటుంటేను."

"ఏమన్నదిరా?"

"మనకే చోటు చాలక చస్తుంటే వాళ్ళను కూడా ఎక్కడ పెట్టుకుంటాం. చోటు ఎక్కడ దొరకుతే అక్కడే వుంటారు. ఇబ్బందులు వచ్చిన వాళ్ళకే తెలుస్తాయిలే వాటిని తప్పించుకునే ఉపాయాలు. నీకేం తెలుసు వూరుకోరా కుర్ర వెధవా, అని. చాటుగ్గా పేకవేసింది" అన్నాడు.

ముఖవంతుం ప్రాంరపదాయం అది. కష్టాలలో భాగం పంచుకోలేరు.

సాయంకాలానికి మూర్తి ఇంటికి వచ్చాడు. రామం సంగతి విని చాలా నొచ్చుకున్నాడు. "నేను లేకుంటే మాత్రం నిన్ను అడ్డుపెట్టేదెవరు? అమ్మ నిన్ను కాదనలేదే. పిల్లల్ని అకారణంగా బాధపెట్టావు. ఆ వెనుక గది ఖాళీగానేవుంది. అందులో మీరు ఎన్నాళ్ళయినా వుండవచ్చు" అన్నాడు. రాత్రికి వాళ్ళకి భోజనాలు ఏర్పాటు చెయ్యమని తల్లితో చెప్పాడు. భోజనాలయ్యాక సారమ్మగారు, శాంతా వంటపిల్ల పడుకోడానికి ఒక మంచం, రామం పిల్లలకోసం ఒక చాప ఇచ్చివేసిపోయారు.

తెల్లవారి లేచేసరికి గిన్నెతో కాఫీ కలిపి తెచ్చారు సారమ్మగారు. వేళకాగానే పిల్లలకి భోజనాలు కూడ పెట్టించారు. "ఈ పూటకి మాతో ఇంటి భోజనం చేయండి. పిల్లకి పాలు కావాలంటే ఇవ్వండి. తరువాత మీ సంగతి ఆలోచించుకుందురు గాని" అని అన్నారు సారమ్మగారు.

వంటిదాన్ని తీసుకొని శాంతా, రామం ఆసుపత్రికి వెళ్ళారు. "జ్వరం తగ్గిపోతుంది. ఇక్కడే రెండు రోజులు వుండనివ్వండి" అన్నాడు డాక్టరు పిల్లను పరీక్షచేసి. పిల్లమ్మా, శాంతమ్మా ఆసుపత్రిలో వుంచేసి రామం పిల్లలదగ్గరికి వచ్చాడు. బాబుగాడు అడిగాడు. "పిన్ని ఏది?" అని. ఆసుపత్రిలో వుంచి వచ్చానన్నాడు రామం. "దాని కిక్కడ ఇబ్బందిగా వుందేమోరా?" అని అడిగాడు. ఆ ఉపాయం జ్ఞాపకం చేసుకుంటూ. పిల్లలకి ఆకలేసి కొట్టుకుంటుంటే పళ్ళు, తినుబండారాలు తీసుకొని వచ్చాడు రామం ఇంటిలోకి. పిల్లకి కొద్ది కొద్దిగా పాలు పోసి పొట్ట నింపింగా ఉంచుతున్నారు.

రాత్రి పిల్లలకి అన్నాలుపెట్టి నిద్ర పుచ్చి, తానూ నిద్రపోదామను కుంటున్నాడు రామం. ఇంతలో కృష్ణయ్య కేక వినిపించింది. "ఏం బాబూ మర్యాదే ఇదేనా మనిషిని మరి కనిపించారుకాదే" అన్నాడు.

"నా ప్రయత్నం నిన్ను తప్పించి అనుకున్నా కృష్ణయ్యా!" అన్నాడు రామం.

"అలాగని మా బాకీ ఎగ్గొడతావం టారా?" అని అడిగాడు కృష్ణయ్య.

"ఇబ్బందిలో ఉన్నాను. ఇప్పుడు నీకు కాదు అన్నాను గాని ఎగ్గొట్టానా?" అన్నాడు రామం.

"అయితే నమ్మకం మీమాట. ఇప్పుడు చేస్తున్నారికి ఇచ్చేకష్టుడు ఇస్తానని నమ్మకం ఏమిటి? ఏం చేస్తేగాని నా డబ్బు నా కివ్వడు ఇవ్వకపోతే వూరుకునేదిలేదు. నేను మంచివాణ్ణికాదు మరి" అని బెదిరింపులకి దిగాడు కృష్ణయ్య.

ఈ కేకలు విని సారమ్మగారు లేచి వచ్చారు "కృష్ణయ్యా, మావాడితో చెప్పి రేపు నీ డబ్బు ఇప్పిస్తాగాని ఇప్పటికి వెళ్ళు" అన్నారు ఆవిడ.

"మీరు అన్నాక మాట ఇస్తే మరి ఆ బాకీ వూరికే ఎక్కడికి పోతుంది అమ్మగారూ" అంటూ నిష్క్రమించాడు కృష్ణయ్య. వారం రోజులకి పిల్ల తేరింది. వంటపిల్ల జ్వరం తగ్గి ఆసుపత్రినుంచి తిరిగి వచ్చేసారు శాంత, వంటపిల్ల.

"ఇంక మాయింటికి పోతాం. రేపు వినాయక చవితి. గణేశపూజ మా యింటిలోనే చేసుకుంటాం" అన్నాడు రామం సారమ్మగారితో.

"మళ్ళీ ఆ యింటికే వెళతానంటా వేమిటి? పుట్టి మునిగాక కూడాను. అంత కన్న మంచి ఇల్లు మరొకటి ఏదైనా చూసు కోరాదా?" అన్నారు సారమ్మగారు.

"మాకు దొరికే ఇళ్ళు ఎటువంటివో నాకు తెలుసు. ఆ ఇళ్ళలో వుండేవారికి ఇలాటి బాధలు ఎలాగూ తప్పవు. కష్టమయినా దుఃఖమయినా కాచుకునేది ఇల్లు-అంతమాత్రం చేత, వరదకి భయపడితే ఈ సంసారం సాగదు. తిరగడం ఎలాగు చెప్పండి" అన్నాడు రామం.

"ఆ మాట కూడ నిజమే. కష్టాలు కల కాలం ఉంటాయా? ఎప్పుడో పన్నెండేళ్ళ క్రిందట ఇటువంటి వరద వచ్చిందని విన్నాం. మళ్ళీ ఇప్పుడు చూశాం. సరే, మీ ఇష్టమే కానివ్వండి" అని సారమ్మగారు సాగనంపారు వాళ్ళను ఆదరించి గౌరవాలతో.

ఇంటి గోడలు ఇంకా తడి ఆరలేదు. ఇల్లంతా కడిగి శుభ్రం చేసుకొని సామాను అన్నీ సర్దుకున్నారు. ఇంటిగల మునలిది ప్రశంసించింది రామం నిజాయితీని. పది రోజులు అద్దె మినహాయించుకోమంది.

గణేశపూజ చేసుకొని అందరూ పిల్లలు భోజనాలు చేస్తున్నారు.

"నీటిలో మునిగిపోయినా మన ఇల్లే బాగుంది నాన్నా!" అంటున్నాడు బాబుగాడు.

